RNI: TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 25 పేజీలు : 6 సోమవారం 05 ఆగస్టు 2024

Digital Edition

## వర్కింగ్ జర్నలిస్టులకు ప్రత్యేక భద్రతా చట్టం అవసరం

### హర్యానా గవర్నర్ దత్తాత్రేయ!

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**



వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు పునరుద్ధరించాలన్న ఐజేయు డిమాండును కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హామీ ఇచ్చారు. వర్కింగ్ జర్నలిస్ట్ ల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలన్న డిమాండ్ కూడా న్యాయమైనదేనని దత్తాత్రేయ అభిప్రాయ పడ్డారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం అందజేస్తానని ఆయన హామీ ఇచ్చారు.హర్యానా రాష్ట్రం పంచకులలో ఆగస్టు 3, 4 తేదీల్లో జరుగుతున్న ఐజేయూ జాతీయ కౌన్సిల్ సమావేశాలలో రెండోరోజు , ఆదివారం ఉదయం జరిగిన సెషన్ కు బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశానికి ఐజేయు జాతీయ అధ్యక్షుడు కే.శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షత వహించారు.బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ మీడియా మన ప్రజాస్వామ్యానికి మూల స్థంభమని , మీడియా పటిష్టం గా ఉంటేనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుందని అన్నారు.ప్రభుత్వాలు వస్తూ పోతూ ఉంటాయి, పార్టీలు వస్తుంటాయి, పోతుంటాయి , కానీ దేశం శాశ్వతమని , దేశం వికాసం చెందాలంటే ప్రజాస్వామ్యం కీలకమని , అందుకు బలమయిన మీడియా అవసరమని దత్తాత్రేయ అన్నారు.ప్రభుత్వాలు చేసే మంచిని, చెడును ప్రజల ముందుకు తెచ్చే బాధ్యత మీడియాదేనని ఆయన స్పష్టం చేశారు. నిబద్ధతతో జర్నలిజం చేసే పాత్రికేయులను చూసి ముఖ్యమంత్రులు సైతం భయపడటం తనకు తెలుసునని, అలాంటి పాత్రికేయులను పిలిచి వారు లేవనెత్తిన సమస్యలపై మాట్లాడుకోవడం జరిగేదని దత్తాత్రేయ అన్నారు. తన దృష్టిలో పాలకులకంటే నిజం చెప్పే జర్నలిస్టే ఉన్నతుడని బండారు దత్తాత్రేయ అన్నారు. సత్యం చెప్పడానికి , వాస్తవాలను వెలుగులోనికి తేవడానికి మీడియా కృషి చేయాలన్నారు. గతంలో ఎన్నో కుంభకోణాలను , అక్రమాలను, అవినీతిని వెలుగులోకి తేవడంలో పరిశోధనాత్మక జర్నలిజం ముఖ్య భూమిక పోషించిందని దత్తాత్రేయ గుర్తు చేశారు. అయితే వాస్తవాలను వెలుగులోనికి తెస్తే సహించలేని దుష్ట శక్తులు మీడియాపై దాడులు చేస్తుంటాయని, దత్తాత్రేయ అన్నారుసత్యాన్ని వెలుగులోకి తేవాలంటే జర్నలిస్టు నిర్భీతితో , సాహసంతో , నిబద్ధతతో విధి నిర్వహణ చేయాల్సి ఉంటుందని దత్తాత్రేయ అన్నారు.నిజాలను నిర్భయంగా వెలుగులోకి తెచ్చే పాత్రికేయులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని, జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం చేయాలన్న ఐ.జే.యు. డిమాండు న్యాయబద్ధమేనని దత్తాత్రేయ పేర్కొన్నారు. ప్రత్యేక భద్రతా చట్టం డిమాండును కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానని ఆయన హామీ ఇచ్చారు.భువనేశ్వర్ లో జరిగిన ఐజేయూ ప్లీనరీకి కేంద్ర కార్మికశాఖ మంత్రి హోదాలో తాను హాజరయ్యానని , వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల గురించి తనకు అవగాహన కలిగిందని అన్నారు.వర్కింగ్ జర్నలిస్టుల వేజ్ బోర్డు నియమించాలన్న అంశాన్ని యూనియన్ నేతలు తన దృష్టికి తెచ్చారని , వెంటనే యూనియన్ల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేసానని దత్తాత్రేయ గుర్తు చేశారు. ప్రస్తుతం వర్కింగ్ జర్నలిస్ట్ చట్టాన్ని రద్దు చేయడంతో జర్నలిస్టుల వేజ్ బోర్డు కూడారద్దయ్యిందని, అన్నారు.అయితే వర్కింగ్ జర్నలిస్టులకు వేతన భద్రత కల్పించాల్సిన అవసరం ఉందని, అందుకు వేజ్ బోర్డు ఏర్పాటు ఆవశ్యకతను తన స్థాయిలో కేంద్రం దృష్టికి తీసుకు వెళతానని దత్తాత్రేయ హామీ ఇచ్చారు. ఇటీవల కాలంలో సాంకేతికత పెరుగుదల, కృత్రిమ మేధ ప్రవేశంతో మీడియా రంగంలో తీవ్ర మార్పులు చోటు చేసుకుంటున్నాయని అన్నారు.అయితే మీడియాకు విలువలు ప్రధానమని , విలువలు లేని మీడియాకు విశ్వసనీయత ఉండదని , విశ్వసనీయత లేని మీడియాకు గౌరవం ఉండదని , పాత్రికేయులు సమాచారాన్ని సమాచారంగా ఇవ్వాలని , న్యూస్ బదులు వ్యూస్ ఇవ్వడం మంచి పద్ధతి కాదని దత్తాత్రేయ అన్నారు. ఐజేయు అధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి తనకు నాలుగున్నర దశాబ్దాలుగా తెలుసునని, విలువలు కలిగిన జర్నలిస్టుగా , నిబద్ధత కలిగిన యూనియనిస్ట్ గా ఆయనంటే తనకు అపార గౌరవమని దత్తాత్రేయ పేర్కొన్నారు. సమావేశాలకు ఇరవై రాష్ట్రాల నుండి ప్రతినిధులు పాల్గొంటున్నట్లు, అందులో రెండు తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు ఎక్కువగా ఉన్నట్లు తనకు చెప్పారని , అందువల్ల తెలుగులో కూడా మాట్లాడుతానని దత్తాత్రేయ అన్నారు. ఆమేరకు కాస్సేపు తెలుగులో కూడా మాట్లాడారు.అధ్యక్షత వహించిన కే.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కార్యకర్తగా ప్రారంభం అయిన బండారు దత్తాత్రేయ రాజకియ ప్రస్తానాన్ని వివరించారు. ఎంపీగా ఉన్నా, కేంద్రమంత్రిగా ఉన్నా, ఎలాంటి భేషజాలు లేకుండా సామాన్య ప్రజలతో కలిసిమెలిసి మెలిగే నేతగా ,ఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధిగా , దత్తాత్రేయ ప్రజల మన్ననలు పొందారని, అన్ని రాజకీయ పార్టీలవారూ ఆయన్ని అభిమానిస్తారని వివరించారు.ఐజేయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్ మాట్లాడుతూ బండారు దత్తాత్రేయ దసరా ఉత్సవాల సందర్భంగా నిర్వహించే "ఆలయ్ బలయ్" కార్యక్రమం పొందుతున్న ప్రాచుర్యాన్ని వివరించారు. ఉత్తర తెలంగాణా జిల్లాల్లో అటల్ బీహారీ వాజపేయి పాల్గొన్న సభల నిర్వాహకునిగా దత్తాత్రేయ, వార్తా సేకరణకు తానూ కొన్ని రోజులపాటు చేసిన పర్యటనలను గుర్తు చేశారు.ఐ.జే.యు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎస్.ఎన్. సిన్హా మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టు చట్టాన్ని రద్దు చేయడంతో ఏర్పడిన పరిస్థితులను దత్తాత్రేయ దృష్టికి తెచ్చారు.

ఐజేయు సెక్రటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్మూ , చండీఘర్ హర్యానా జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు రామ్ సింగ్ బ్రార్, చైర్మన్ బల్వంత్ తక్షీ, చండీ ఘర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నళినీ ఆచార్య, ఐజేయూ జాతీయ కార్యదర్శి బల్బీర్ సింగ్ ఝూండు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారు దత్తాత్రేయ ను ఐజేయు నాయకులు ఘనంగా సత్కరించారు.

## కంటైనర్ లో గంజాయి....

### శంషాబాద్ పెద్ద గోల్కొండ పరిధిలో 800 కేజీల గంజాయి పట్టివేత

**ఒడిస్సా నుండి మహారాష్ట్ర(వ య)తెలంగాణ సప్లై.**



**సైబరాబాద్ ఎస్వోటీ పోలీసులు వెల్లడి.**

**మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్**

హైదరాబాద్ లో భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఎస్వోటీ (స్పెషల్ ఆపరేషన్ టీమ్) పోలీసులు ఈ గంజాయిని గుర్తించారు.దాదాపు 800 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. బాలానగర్ ఎస్వోటీ,శంషాబాద్ పోలీసులు కలిసి ఈ జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు.పట్టుబడిన గంజాయి విలువ రూ.2.94 కోట్ల విలువ ఉంటుందని పోలీసులు చెప్పారు. 800 కేజీల గంజాయి కంటెయినర్ లో ఓ వాహనం ఒడిశా



నుంచి మహారాష్ట్రకు హైదరాబాద్ మీదుగా వెళ్తున్నట్లుగా విచారణలో పోలీసులు గుర్తించారు.ఈ స్థాయిలో గంజాయి తరలిస్తూ పట్టుబడటం ఇదే తొలిసారని పోలీసులు తెలిపారు. ఈ వ్యవహారంలో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు.డీసీఎం డ్రైవర్ లు సంజీవ్ విఠల్ రెడ్డి,హొల్లప్ప,సప్లయర్ సునీల్ ఖోస్లా,జాగ సునాలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ దందాకు మూలకారకులైన వారి గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.అరకుకు చెందిన వ్యక్తి గంజాయి సరఫరాదారుగా ఉన్నాడని, అతని పేరు రాము అని తెలిపారు.అతను ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.ఇతను చాలా పెద్ద మొత్తంలో గంజాయిని ఇతర రాష్ట్రాలకు సరఫరా చేస్తుంటాడని పోలీసులు తెలిపారు.కమీషన్ ఎజెంట్ కం ట్రాన్స్పోర్టర్ గా ఒడిశాకి చెందిన సోమ్ నాథ్ ఖారా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. రాము అనే వ్యక్తి గతంలో గంజాయి రవాణా చేస్తూ అరెస్ట్ అయ్యాడు. మెయిన్ పెడ్లర్ కం రిసీవర్ సురేష్ మారుతి పాటిల్ కూడా పరారీలో ఉన్నాడు.

గంజాయి సరఫరాకు 2 లక్షలు

"ఇలా గంజాయి ట్రాన్స్పోర్ట్ చేసినందుకు ప్రతిసారి రూ.2 లక్షలు రూపాయలు తీసుకుంటారు. నిందితులు అంతా కలిసి ఎంతకాలంగా గంజాయి సప్లై చేస్తున్నారో విచారిస్తున్నాం. ప్రధాన నిందితుడు రాముతో పాటు సురేష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. పోలీస్ నిఘా తప్పించుకోవడానికి కంటైనర్ ముందు నిందితులు కార్ లో ఎస్కార్ట్ గా వచ్చారు. కంటైనర్ కు రెండు మూడు కిలోమీటర్ల దూరంలో ఉండి ఎక్కడైనా పోలీసుల తనిఖీలు ఉంటే అప్రమత్తం చేస్తారు. పోలీసుల నిఘానుండే తప్పించుకోవడానికి టోల్గేట్ వద్దకు కంటైనర్ రాగానే వాహనం నంబర్ ప్లేట్ మారుస్తారు. నిందితులపై అనుమానంతో 15 నుండి 25 రోజులు వరకు ఈ కేసు పై వర్కౌట్ చేసాం. నిందితులు ఒరిస్సా నుండి గంజాయి తీసుకువచ్చి పటాన్చెరువు వద్ద మరొక వెహికల్ లో గంజాయిని మారుస్తారు. మార్చిన ఆ వెహికల్ లో గంజాయిని మహారాష్ట్రకు తీసుకువెళ్తారు.విట్టల్ రెడ్డి పరవాడ సెజ్ లో సాల్వెంట్ డ్రమ్ములను కంటైనర్ లోడ్ చేసుకున్నాడు. కంటైనర్ ముందు భాగంలో సాల్వెంట్ డ్రమ్స్ పెట్టి వెనకాల భాగంలో గంజాయి ఉంచారు. కెమికల్స్ డ్రమ్ములను కూడా జీఎస్టి వేబిలు లేకుండా తరలిస్తున్నారు.ఆ కెమికల్ సాల్వెంట్స్ ఏంటి అన్న అంశంపై కూడా విచారణ చేస్తాం. మొత్తం ఏడుగురు నిందితులు గంజాయి సప్లై లో భాగంగా ఉన్నారు..ఇందులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసాం. మిగతా ముగ్గురు నిందితులను పరారీలో ఉన్నారు..వారిని వీలైనంత త్వరగా పట్టుకుంటాం" అని పోలీసులు అన్నారు...

## వాట్సాప్ వినియోగిస్తున్నారా?

## మీకోసమే ఈ బిగ్ అలర్ట్.

మన సాక్షి గొంతుక న్యూస్ డెస్క్



ఎప్పటికప్పుడు కొత్త కొత్త అప్డేట్స్, ఫీచర్స్‌ను అందుబాటులోకి తీసుకువచ్చే వాట్సాప్.. ఇప్పుడు మరో కీలక అప్‌డేట్ ఇచ్చింది. స్మార్ట్ ఫోన్ తయారీ కంపెనీలు.. ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్స్‌తో, అధునాత టెక్నాలజీతో కూడిన మొబైల్స్‌ని మార్కెట్‌లోకి విడుదల చేస్తుంటారు. ఇందుకు అగునుణంగానే.. మేటా యాజమాన్యంలోని ప్రముఖ ఇన్‌స్టాంట్ మెసేజింగ్ యాప్ వాట్సాప్ ఎప్పటికప్పుడు పాత ఆపరేటింగ్ సిస్టమ్ వెర్షన్‌లను వదిలించుకుంటుంది. పాత వెర్షన్ స్మార్ట్‌ఫోన్లకు వాట్సాప్ సపోర్ట్ చేయకుండా నిలిపివేస్తుంది. తాజాగా ఇలాంటి నిర్ణయాన్నే ప్రకటించింది వాట్సాప్.తాజా సమాచారం ప్రకారం.. ఆండ్రాయిడ్ 4, దానికంటే పాత వెర్షన్.. ఐ ఓ ఎస్ 11, అంతకంటే పాత వెర్షన్.. ఐ ఓ ఎస్ 2.4, అంతకంటే పాత వెర్షన్ ఫోన్లలో వాట్సాప్ సేవలను నిలిపివస్తున్నట్లు వాట్సాప్ ప్రకటించింది. మొత్తం 35 స్మార్ట్ ఫోన్లలో ఇక నుంచి వాట్సాప్ సపోర్ట్ చేయబోదని కంపెనీ స్పష్టమైన ప్రకటన విడుదల చేసింది. ఆండ్రాయిడ్ 5, ఆపై వెర్షన్‌లలో, ఐ ఓ ఎస్ 11, ఆపై వెర్షన్‌లో వాట్సాప్ సపోర్ట్ చేస్తుందని కంపెనీ పేర్కొంది. వాట్సాప్ తాజా ప్రకటన ప్రకారం.. ఏయే మోడల్ మొబైల్స్‌లో వాట్సాప్ పనిచేయదో నిపుణులు అంచనా వేసి చెప్పారు.

## రేవంత్ బృందానికి

## కేటీఆర్ ఆల్ ది బెస్ట్

**మన సాక్షి గొంతు డెస్క్:**



తెలంగాణ ఆర్థికాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులు తీసుకురావడం, వ్యూహాత్మక భాగస్వామ్యాలు చేసుకోవడమే లక్ష్యంగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. 10 రోజులపాటు అమెరికా, దక్షిణ కొరియాలోని వివిధ నగరాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార ప్రముఖులతో సమావేశాలు, చర్చలు జరుగనున్నాయి. శనివారం (ఆగస్టు 3) ఉదయం రేవంత్, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు బృందం అమెరికా పర్యటకు బయల్దేరగా.. న్యూయార్క్ ఎయిర్ పోర్టులో వారికి ఘన స్వాగతం లభించింది.రేవంత్ అమెరికా పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. పెట్టబడుల సాధన కోసం అమెరికా పర్యటనకు వెళ్లిన రేవంత్ బృందానికి కేటీఆర్ ఆల్ ది బెస్ట్ చెప్పారు. గత పదేళ్లు అధికారంలో ఉన్న తమ ప్రభుత్వం ఇతర దేశాల్లో ఉన్న ప్రముఖ కంపెనీ ప్రతినిధులతో పెంచుకున్న సంబంధాలు నేడు రాష్ట్రానికి మేలు చేకూరుస్తున్నాయని చెప్పారు. విరామం లేకుండా పట్టుదలతో తెలంగాణకు భారీ ఎత్తున వీదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని వెల్లడించారు. వాటి పునాదుల మీదే.. నేడు రాష్ట్రానికి మరిన్ని పెట్టుబడులు రానుండటం సంతోషకరమని చెప్పారు.'మా అధినేత నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి అనుకూలమైన పర్యావరణ వ్యవస్థను రూపొందించేందుకు మేం అధిక ప్రాధాన్యం ఇచ్చాం. టీఎస్ ఐపాస్‌లో ప్రభుత్వ వినూత్నమైన విధానాలకు ఆకర్షితులై చాలా సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాయి. గత దశాబ్ద కాలంలో రూ.4 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు వివిధ రంగాల్లో 24 లక్షలకు పైగా ప్రైవేట్ ఉద్యోగాలను మేం సృష్టించాం. ఏది ఏమైనా రాజకీయాలు పక్కన పెడితే.. నాకు మరియు బీఆర్ఎస్ పార్టీకి ఎల్లప్పుడూ తెలంగాణ ఫస్ట్. ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రత్యక్ష పెట్టుబడులను తీసుకురావడంలో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. మేం స్థాపించిన బలమైన పునాదిపై తెలంగాణ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేస్తారని హృదయపూర్వకంగా ఆశిస్తున్నా.. జై తెలంగాణ' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## సహాయ శిబిరాలు ఏర్పాటు

**మన సాక్షి గొంతుక డెస్క్**



కేరళలోని వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగి పడిన ఘటనలో ఇప్పటి వరకు 358 మంది చనిపోయారు. ఇక సహాయ శిబిరాల్లో 10,042 మంది ఆశ్రయం పొందుతున్నట్లు కేరళ సీఎం పినరయి విజయన్ శనివారం తెలిపారు. తిరువనంతపురంలో మీడియాతో మాట్లాడారు. వారి కోసం 93 సహాయ శిబిరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. 67 మంది మృతదేహాలు గుర్తించలేని స్థితిలో ఉన్నాయని పేర్కొన్నారు. సహాయక చర్యలు చివరి దశకు చేరుకున్నాయని చెప్పారు.

# ఎమ్మెల్సీ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు

బచ్చన్నపేటకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలి.

కాంగ్రెస్ నాయకుడు మచ్చ సందీప్,

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేట, కాంగ్రెస్ యూత్ నాయకులు మచ్చ సందీప్,ఉమ్మడి వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను, మర్యాదపూర్వకంగా కలిశారు, సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం వారు మాట్లాడుతూ, జనగామ నియోజకవర్గంలోని విద్యాశాఖ పరమైన పలు సమస్యలపై చర్చించి విద్యాపరమైన సమస్యలను, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు తెలిపారు, అలాగే, బచ్చన్నపేట మండల విద్యార్థులు, వివిధ ప్రాంతాలకు వెళ్లి చదువుకోవలసి వస్తుందని, చాలా సంవత్సరాల నుంచి,బచ్చన్నపేటకు డిగ్రీ కళాశాల మంజూరు చేయాలని కోరిన గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, మండల ప్రజల కోరిక మేరకు, మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల నిర్మించాలనికోరారు,కార్యక్రమంలో మచ్చ సందీప్ కుమార్, తదితరులున్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా చేయూత ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో,ఆర్.ఆర్.గౌడ్**



ముఖ్యమంత్రి సహాయనిధి ఆపదలో ఉన్నవారికి ఆర్థికంగా చేయూత ఇస్తుందని

యువ నాయకులు తోకల మురళీకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్,సుష్మా మహేందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ బండి.గోపాల్ యాదవ్,నార్సింగ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, 8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, వారి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేయడం జరిగిందని ఉన్నారు.అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్న,పి మౌనిక యాదవ్ 21000/రూ /లు, చేవెళ్ల జగన్నాథంకు 26500/రూపాయిలు,ఎహ్. కృష్ణ, 36500/రూపాయలువారికీ ముఖ్యమం త్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కును ఆదివారం యువ నాయకులు తోకల మురళీకృష్ణ, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ, కౌన్సిలర్ విజయలక్ష్మి కి యువ నాయకులు తోకల. మురళి కృష్ణ వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, 6వ వార్డు కౌన్సిలర్ వై.కుమార్,మనోహర్ గౌడ్,శ్యామ్ సుందర్ చౌదరి,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత,

**కోడూరుశివకుమార్ గౌడ్,**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**



జనగామ జిల్లా బచ్చన్నపేటగత వారం రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి,కొన్నే గ్రామానికి వచ్చిన చీర నరేష్ ను అతని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని కుటుంబానికి భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోదూరు, శివకుమార్ గౌడ్,మరియు గత నెల రోజుల క్రితం జీడి రవీందర్ ప్రమాదవశాత్తు బండి పై నుండి పడి చేయు విరిగిన అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని అతని కూడా ఆర్థిక సాయం అందించారు, ఆర్థిక సాయం అందించి నందుకుగాను చీర నరేష్ కుటుంబం శివకుమార్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ ,కందుకూరి నవీన్, కురాము వెంకటయ్య, యాట మహేందర్ ,తదితరులు పాల్గొన్నారు

# సాదు రమేష్ రెడ్డికి నామినేట్ పదవి

## ఇవ్వాలి కోరుకుంటున్న ప్రజలు

**కాంగ్రెస్ యువజన నాయకులు మంగీలాల్ చౌహన్**

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



నేటి రాజకీయాల్లో నమ్మిన వ్యక్తుల్ని మోసం చేసే నాయకులు ఎంతోమంది ఉన్నా కూడా తను నమ్మిన నాయకుడి కోసం తన వాళ్ళ కోసం పరితపించే వ్యక్తి మన సాదు రమేష్ రెడ్డి జిల్లా రాజకీయాలని తాను ఎక్కడ ఉంటే అక్కడ విజయం తను ఎక్కడ పోటీ చేస్తే అక్కడ ఘన విజయం అది తుమ్మల నైజం అలాంటి తుమ్మల కు అత్యంత సన్నితుడు గర్వించదగ్గ వ్యక్తి మనసాదు ఇప్పుడు అప్పుడు కూడా జిల్లా రాజకీయాల్ని శాసించే తుమ్మల కు అత్యంత సన్నితుడు నమ్మక శాలి అయినా మన సాధు తాను రాజకీయాల కంటే ముందు కూడా వ్యాపారం చేస్తూ సామాజిక సేవ తన వంతు బాధ్యతగా ఎంతోమందికి సహాయపడ్డ వ్యక్తిగా మంచి పేరు సంపాదించుకున్న మన సాదు రమేష్ రెడ్డి తుమ్మల కు అనుచర గణం నుండి రానున్న రోజుల్లో మంచి పదవులు ఆశించి అధిరోహించి,ఖమ్మం జిల్లా గర్వించే విధంగా మంచి పనులు చేస్తూ తుమ్మల నాగేశ్వరావు ఆశయ సాధనకు కృషి చేయాలని వారికి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో లి మంచి నామినేట్ పదవిని కట్టపెట్టాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు,కోరుకుంటున్నారని కాంగ్రెస్ యువజన,నాయకులు

మంగీలాల్ చౌహాన్,ఒక,ప్రకటనలో,తెలియజేసినారు

# శ్రీ శ్రీ వరగిరి గట్టు చెన్నకేశవ స్వామి యజ్ఞలు

**మన సాక్షి గొంతుక న్యూస్**



మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం

గోవిందపల్లి గ్రామం శ్రావణ తొలి అమావాస్య రోజు యజ్ఞయాగాలు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి మల్లప్ప గురుస్వామి భక్తులు చైర్మన్ కమిటీ సభ్యులు అందరు హాజరై యజ్ఞం జరుపుకోవడం జరిగింది హరిహరుల క్షేత్రామైన గట్టు చెన్నకేశవ స్వామి తొలి సోమవారం శనివారాలు ప్రారంభమైన చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకోవాలని జాతర బ్రహ్మోత్సవాల్లో పాల్గొనగలరని భక్తులందరికీ కమిటీ సభ్యులు మనవి కోరుతున్నారు ఇట్లు దేవస్థాన కమిటీ గ్రామాల సభ్యులు గోవిందుపల్లి తండాలు కాప్లాపూర్ రంగారెడ్డి పల్లి జానంపల్లి గ్రామాల కమిటీ సభ్యులు కోరడమైనది.

## స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రికెట్ పోటీల నిర్వహణ

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ టౌన్:**



పట్టణంలోని వీవర్స్ కాలనీ పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మినీ స్టేడియం ధర్మకంచ నందు క్రికెట్ పోటీలు నిర్వహించారు.పోటీలో నాలుగు టీంలు పాల్గొంటున్నాయి.గెలుపొందిన టీం సభ్యులకు రూ 5,116/- లు నగదు బహుమతి అందిస్తారు.ప్రారంభోత్సవం కి ముఖ్య అతిథులుగా పద్మశాలి యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు 12 వార్డ్ కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి నాగరాజు మరియు పద్మశాలి ముఖ్య నాయకులు భేటీ వెంకటేశ్వర్లు చిదురాల గణేష్ ఎలా హరినాథ్ రచ్చ శివ కామని వేణు గుర్రం ఉపేందర్ బేతి సాకేత్ ఎనగందుల వెంకటేష్ గర్దాస్ శేఖర్ మంగళంపల్లి శ్రీకాంత్ వంగ శ్రీకాంత్ పాసికంటి వెంకటేష్ బిట్ల నాగరాజు గుమ్మడవెల్లి చైతన్య మహేశ్వరం వేణు పాల్గొనడం జరిగింది.క్రికెట్ టోర్నమెంట్ పోటీలలో నాలుగు టీంలు పాల్గొనట్లు నిర్వాహకులు తెలిపారు.

# మల్టిపుల్ అవార్డు విజేతు జైన రమేష్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (ఆగస్టు,04)**




లయన్స్ అంతర్జాతీయ సంస్థ జిల్లా 320 మల్టిపుల్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కేవీర్ గార్డెన్స్ నందు ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో జనగామ జిల్లా లో చంపక్ హిల్స్ లో 365 రోజులు ఉచిత అల్పాహార వితరణ చేసినందులకు లయన్ జైన రమేష్ కి మల్టిపుల్ స్థాయి అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ఈ అవార్డు విజేత అయిన జైన రమేష్ ని జనగామ జిల్లా 320 ఎఫ్ లయన్ పెద్దలు తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు,పూర్వ జిల్లా గవర్నర్ కాసం అంజయ్య,ముచ్చ రాజిరెడ్డి ,కన్న పరశు రాములు,లయన్ పజ్జూరి గోపయ్య,లయన్ చిర్ర ఉపేందర్ రెడ్డి,రీజియన్ చైర్మన్ రాపాక విజయ్,కె.రాజశేఖర్ రెడ్డి తదితరులు అభినందించారు.

# జర్నలిస్టుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తా

## ఎమ్మెల్యే సహకారంతో ఇళ్ల పట్టాలు రానివారికి ఇప్పిస్తాం

## అసంపూర్తి ప్రెస్ క్లబ్ భవనం పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతాం

## జర్నలిస్టుల కాలనీ లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం

### మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దొంతి నరేష్ గౌడ్







**మన సాక్షి గొంతుక/ న్యూస్ మెదక్ ప్రతినిధి**

జర్నలిస్టుల నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తానని మెదక్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దొంతి నరేష్ గౌడ్ స్పష్టం చేశారు.ఆదివారం మెదక్ పట్టణంలోని టీఎన్జీఓ భవన్ లో మెదక్ ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ సహకారంతో ఇళ్ల పట్టాలు జర్నలిస్టులకు పట్టాలు,అసలే రాని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు త్వరలోనే ఇప్పిస్తామన్నారు. ఎప్పటికప్పుడు జర్నలిస్టుల సమస్యలను ఎమ్మెల్యే కు వివరిస్తున్నామని, ఆయన సానుకూలంగా ఉన్నారన్నారు.అసంపూర్తిగా ఉన్న ప్రెస్ క్లబ్ భవనానికి మరిన్ని నిధులు కావాల్సి ఉందని ,నిధులు మంజూరు చేయించి పూర్తి చేయిస్తానన్నారు.పిల్లికోటల్ లోని జర్నలిస్టు కాలనీ లో అనేక సమస్యలున్నాయని ,వాటిలో ఒక్కొక్కటిగా పరిష్కరించుకుందామని తెలిపారు.నీళ్ల కోసం మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా బోర్లు వేసేలా కృషిచేస్తామన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే ను ప్రెస్ క్లబ్ పక్షాన అందరం కలిసి సమస్యలు వివరిద్దామన్నారు.ప్రయివేట్ స్కూల్స్ లో ఫీజు రాయితీ ,ప్రయివేట్ హాస్పిటల్స్ లో వైద్యం రాయితీ పై ఆయా సంఘాలతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.అనంతరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రెస్ క్లబ్ అహర్నిశలు కృషి చేస్తున్నారు.ఏండ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ లోని సభ్యులకు సభ్యత్వం రెన్యూవల్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కాయదర్శి ప్రసాద్ ,ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కామాటి కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహ చారి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రియాజ్ కోశాధికారి సంగమేశ్వర్ నాయకులు ఫారూఖ్, రాజశేఖర్, గోపాల్ గౌడ్,సురేందర్ రెడ్డి,రాజా గౌడ్, వికాస్,భువనగిరి చంద్ర శేఖర్ ,చింతల రమేష్ ,రహమద్, లక్ష్మణ్, రామకృష్ణ,లక్ష్మీ నారాయణ,శ్రీనివాస్,శ్రీకాంత్,కృష్ణమూర్తి, ముప్వ నవీన్,ఆంజనేయులు, ఫస్సి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను హ్యూమన్ రైట్స్ఆధ్వర్యంలో

## స్నేహపూర్వకంగా పరిష్కరించాలి అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్

## హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు




**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**

మహబూబాబాద్ జిల్లా ఆగష్టు 04 ఆదివారం జాతీయ మానవ హక్కుల న్యాయ సేవా సంఘం జిల్లా ఆఫిసులో స్నేహితుల దినోత్సవాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు,ఇన్చార్జ్ గాదె కృష్ణ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవన్ని ఫ్రెండ్ బండ్స్ కట్టుకొని స్నేహితుల దినత్సవన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షులు మంగళపల్లి హుస్సేన్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి తను మాట్లాడుతూ స్నేహమనేది తల్లిదండ్రులు,గురువుల తర్వాత సమాజంలో స్నేహితులే ముఖ్యమైన వ్యక్తులు,కష్టసుఖాల, సంతోషాలలో పాలుపంచుకుంటూ అనుదినం వెన్నంటి ఉండేవారే మిత్రులు కావున స్నేహితుల దినోత్సవం ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. స్నేహితులలో రకరకాల జాతులకు చెందిన మతాలకు చెందిన వారు చిన్నతనం నుండి స్కూల్ ఏజ్ నుండి ఎంతోమంది స్నేహితులు మనతో కలిసిమెలిసి జీవితాన్ని కొనసాగిస్తారు. అలాంటి వారితో కలిసి స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. స్నేహమంటే ధనంతో కొనలేనిదని ఆస్తులతో పోల్చలేనిదని నిజమైన స్నేహం ఎలాంటి పరిస్థితుల్లో ఉన్న తన వెన్నంటే ఉండి ఆపద సమయంలో ఎలాంటి భేదభిప్రాయాలు లెక్కచేయకుండా తనను నిలబెడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. సమాజంలో జరుగుతున్న సమస్యలు కూడా స్నేహ పూర్వకంగా పరిష్కరించాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల సంఘం సభ్యులు మడి పెద్ది సంధ్య, ఉష,మహిళా వైస్ ప్రెసిడెంట్ వాణి,కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# సబితా ఇంద్రారెడ్డి, కార్తిక్ రెడ్డితో సమావేశమైన కేసీఆర్..!

**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో**



ఇటీవల అసెంబ్లీలో రేవంత్ రెడ్డి సహా కాంగ్రెస్ సభ్యులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీద చేసిన దాడి నేపథ్యంలో ఆమెతో మాట్లాడిన కేసీఆర్.సబితా ఇంద్రారెడ్డి తనయుడు కార్తిక్ రెడ్డితో కూడా మాట్లాడి భవిష్యత్ కార్యాచరణపై మాట్లాడినట్లు సమాచారం.

# నేటి ప్రజావాణి రద్దు

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో నేటి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు,సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని గమనించి వివిధ గ్రామాల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చేందుకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ కోరారు.

# నేడు స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమన్ని జిల్లాలో ఈ నెల 5వ తేదీ నుంచి 9వ తారీఖు వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపునకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, దీనిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమ రోజూ వారీ ప్రణాళిక:

ఆగస్టు 05 - స్వచ్ఛదనం - పచ్చదనం ప్రారంభం:

1.స్థానిక నాయకులు,స్వయం సహాయక సంఘాల సభ్యులు, యువత,వార్డు కమిటీ సమావేశం నిర్వహించి, ర్యాలీ చేపట్టాలి.

2. అన్ని గృహాల నుంచి తడి చెత్త - పొడి చెత్త వ్యర్థాలను సేకరించి,కంపోస్ట్ ను ఉత్పత్తి చేయాలి.

3.పాఠశాలల్లో పారిశుధ్యం, తోటల పెంపకం,వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు,ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రసంగం,వ్యాస రచన పోటీల నిర్వహణ.

4.వీధులు,బహిరంగ ప్రదేశాలను శుభ్రపరచడం.

.5.అన్ని ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు,అంగన్వాడీలు,వసతి గృహాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,బస్ స్టాప్ లను శుభ్రపరచడం.

6.అన్ని పారిశుధ్య వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ పరికరాలను అమర్చడం,పట్టణ స్థానిక సంస్థల్లో స్వచ్ఛ్ ఆటోల హేతుబద్ధీకరణ చేయడం.

7.ప్లాస్టిక్ వాడకంపై అవగాహన కల్పించేందుకు వాల్ పెయింటింగ్ లు వేయటం

8.అటవీ ప్రాంతాల పరిశుభ్రతకు ప్రజలచే శ్రమదానం చేపట్టాలి.

9.గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్లు లేని ఇళ్లను గుర్తించి,పదిహేను రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి.

ఆగస్టు 06 –తాగునీరు/ వర్షపు నీటి సంరక్షణ:

అన్ని తాగునీటి వనరులను శుభ్రం చేయాలి.

2.ప్రతిరోజూ క్లోరినేషన్ చేయాలి.

వర్షపు నీరు నిల్వ లేని భవనాల నిర్మాణాలను గుర్తించాలి.

4.నీటి వనరులను సందర్శించి, వాటి పునరుజ్జీవనానికి కృషి చేయాలి.

ఆగస్టు 07 - కాలువలు/నీరు నిలిచిన ప్రాంతాలు/గుంతలు పూడ్చుటపై చర్యలు చేపట్టాలి:

1.అన్ని తుఫాను(వరద) నీటి కాలువలను నిర్మూలన చేయాలి.

2.లోతట్టు ప్రాంతాల్లో మట్టి కాలువలను తవ్వి నీటిని నిలుపుదల చేయటం.

3.ఎక్కడికక్కడ నిలిచిన నీటిని బయటకు పంపాలి.

4.వెట్ మిక్స్ తో గుంతలను పూడ్చడం,రోలింగ్ చేయడం ద్వారా రహదారిని నిర్మించటం.

5.ప్రభుత్వ సంస్థలు/ప్రజా స్థలాలను శుభ్రపరచడం.

ఆగస్టు 08 - ఆరోగ్యం/వీధి కుక్కల బెడదపై దృష్టి సారించాలి:

1.డెంగ్యూ/మలేరియాపై స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఆశాలతో పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి,అవగాహన కల్పించాలి.

2.వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అన్ని పంచాయతీలు,పట్టణ స్థానిక సంస్థల్లో విష జ్వరాల సర్వేను చేపట్టాలి.

3.పంచాయతీలలో ఫాగింగ్ చర్యలు ప్రతి రోజూ చేపట్టాలి.

4.దోమల వృద్ధి నిరోధించడానికి ఆయిల్ బాల్స్ ను నిల్వ ఉన్న నీటిలో వేయాలి.

5.గాంబూసియా చేపలను గ్రామ పంచాయతీ,పట్టణ ప్రాంతాల్లోని నీటి తొట్టెలలోకి వదలాలి.

6.గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలో వీధి కుక్కల సర్వే చేపట్టి,కుక్కలకు స్టెరైజ్ చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ఆగస్టు 09 - ప్రభుత్వ సంస్థలు/ప్రభుత్వ స్థలాలను శుభ్రపరచడం:

గ్రామ పంచాయతీలో,పట్టణ ప్రాంతాల్లో అన్ని కుటుంబాలు శుక్రవారం డ్రై డేగా పాటించాలి.

అన్ని గృహాలు తమ ఇళ్లను శుభ్రం చేయాలి.

అన్ని కార్యాలయాలు డ్రై డేగా పాటించాలి.

శిథిలమైన భవనాలు/గోడలను తొలగించాలి.

రోడ్డు పక్కన పిచ్చి మొక్కలను తొలగించాలి.

గ్రామ పంచాయతీలు ప్రత్యేక అధికారులు తమ రోజూ వారీ నివేదికలను జిల్లా పంచాయతీ అధికారులకు సమర్పించాలి.

## ఆయన కలెక్టర్ సార్లే...... రైతు కూలీగా మారాడు....... నాటు వేశారు

### రైతే దేశానికి వెన్నుముక జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### మన సాక్షి గొంతుక న్యూస్/మెదక్ జిల్లా ప్రతినిధి

### స్వయంగా వరి నారు మోసి పొలంలోకి దిగి వరి నాట్లు వేసిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు





### రైతులతో ప్రేమగా మాట్లాడిన కలెక్టర్

ఆదివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ ఆనుకుని ఉన్న ఔరంగాబాద్ గొల్ల నారాయణ రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు వారాంతంలో ఇద్దరు పిల్లలను తీసుకుని రైతులతో కలిసి వరి నాట్లువేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు సుమారుగా70,000 రైతులకు గాను 447 కోట్ల రైతు రుణమాఫీ నిధులు ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందని తెలిపారు.

లాభదాయక సాగు చేసే దిశగా ప్రభుత్వం పనిచేస్తుందని అందుకు తోడ్పడునివ్వడానికే పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిందని రైతులకు వివరించారు.

నారు మడి నుంచి పంట అమ్మకం వరకు ప్రతి దశలో రైతుకు అండగా ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేసి రైతు లాభదాయక సాగు చేసే దిశగా అధికారులు పని చేయాలని ఆదేశించారు. వరి నాట్లు వేస్తున్న రైతుల పొలాలను పరిశీలించి, సాగు పద్ధతులను, పంటలో వచ్చే లాభం, సాగులో ఎదురవుతున్న ఇబ్బందులు, తదితర అంశాలపై రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ఆపద వచ్చింది అంటే గుర్తుకొచ్చే వ్యక్తి కొండి వెంకటరెడ్డి

## పలు మృతుల కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన కేబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి

### మన సాక్షి గొంతుక/ బచ్చన్నపేట మండలం

బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన చిన్ననాటి బాల్యమిత్రుడు రాగిచెట్టి ముత్తయ్య తల్లి రాగిచెట్టి లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డి మిత్రుడు ఇంటికి వెళ్లి పరామర్శించి తన వంతు సహాయంగా 5000,రూపాయలు ఆర్థిక సాయం అందించారు, వారం రోజుల క్రితం మరణించిన టేకులపల్లి యాదమ్మ, మరియు కూరాకుల ఎల్లమ్మ, కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు . మా కుటుంబాలకు ఆర్థిక సాయం అందించిన కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు .ఈ కార్యక్రమం బొమ్మన ఆంజనేయులు, అల్వాల ఎల్లయ్య, పైసా బిక్షపతి, అల్వాల నర్సింగరావు, కర్రీ వెంకటయ్య, యాదగిరి, కూరాకుల సుభాష్, కూరాకుల రవి, కర్రే లక్ష్మయ్య, రాజు సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# సోషల్ మీడియా ది కీలకపాత్ర..

### సోషల్ మీడియా ద్వారా సెకండ్ లో సమాచారం తెలుస్తుంది

### ప్రతి పథకం, సంక్షేమం ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి

### మన సాక్షి గొంతుక /జనగామ



జనగామ జిల్లా సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి ఆధ్వర్యంలో జరిగిన సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశానికి విచ్చేసిన డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతూ%ొా%నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో ప్రధాన అంశంగా మారింది.ఇది పరస్పర చర్య, సమాచార వ్యాప్తి మరియు నెట్వర్కింగ్ కోసం ఒక వేదికగా పనిచేస్తుంది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు వివిధ ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం , యూట్యూబ్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, వాట్సాప్ ముఖ్యంగా ఉపయోగిస్తున్నం. ?ఒక్కపుడు ప్రజలకు మనం చేస్తున్న కార్యక్రమం గురించి చెప్పాలి అంటే పత్రికల్లో ప్రచురిస్తే తెలిసేది, కానీ ఇప్పుడు ఉన్న మన డిజిటల్ కాలంలో సోషల్ మీడియా ద్వారా సెకండ్లలో సమాచారం చేరుతుంది.రాహుల్ గాంధీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్తకు చేరవేయాలి అంటే అది సోషల్ మీడియా తోనే అవుతుంది అందుకు మీ పాత్ర ముఖ్యమైనది.ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త పథకాలు, విధానాలు గురించి వివరిస్తూ, అందరికి అర్థమయ్యేలా ఉండాలి మీరు పెట్టే ప్రతి పోస్ట్.సోషల్ మీడియా లో ఎవరైనా తప్పుడు ప్రచారులు చేస్తే, వెతిరేక పోస్ట్ కి వెంటనే స్పందించి సరైన సమాధానం చెప్పాలి.గ్రామ, మండల, జిల్లా ప్రతి కన్వీనర్ సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలి, ప్రతి కార్యకర్తకు మన అభివృద్ధి పనులు అర్థం అయ్యేలా చేయాలి.ప్రతి సోషల్ మీడియా వారియర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ?గత పాలనకు మన కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడా వివరించాలి మనం చేస్తున్న కార్యక్రమాలు, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, ఆరోగ్య శ్రీ 5 నుండి 10 లక్షలకు పెంపు, 500 రూపాలకే వంట గ్యాస్ ఇలా అమలు చేస్తున్న అన్ని గ్యారంటీలను వివరించాలి.మన కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి , డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి , సర్వల నరసింగరాజు,, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, డాక్టర్ రాజమౌళి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, జనగామ పట్టణ అధ్యక్షులు బుచ్చి రెడ్డి , ఆలేటి సిద్ధిరాములు, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి , బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి , నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ , తరిగొప్పుల మండల అధ్యక్షులు, వగలబోయిన యాదగిరి గౌడ్ , కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత– వెంకట చారీ, వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, జక్కిడి సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్,లింగాలఘణపురం మండల అధ్యక్షులు కొల్లూరి శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, కౌన్సిలర్లు: గాదేపాక రామచంద్రం, బోట్ల శ్రీను, చెంచరపు కర్ణాకర్ రెడ్డి, మోటే శ్రీనివాస్, ఉదయ్,యూత్ కాంగ్రెసు రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణన్, బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటివిద్యనాథ్, వేముల వెంకట్, మాజీ ఎంపిటిసిలు అల్వాల ఎల్లయ్య, రమేష్, మౌనిక యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్లు పిట్టల సతీష్,యాసారపు పరశురాములు, నాంపల్లి అశోక్ సలీంమాలిక్,రాజకుమార్,ఆరిఫ్,ప్రవీణ్,రాజేందర్,సుమన్, అంద నాని రమేష్, రాకేష్, బాలరాజు, మహేష్ ముదిరాజ్, కొయ్యాడ రాజు బుర్ర రాజు, జిల్లా సందీప్, జంగిటీ నరేష్,బక్క ప్రవర్ధన్, చిర్ర సాయి,గ్రామ, మండల, జిల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



